యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

భూ..భారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 206 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 24 జులై 2025


## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

**వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం**

**మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ మిగతా2లో...

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

**- మూడోరోజూ ఉభయసభలు వాయిదా**



**న్యూఢిల్లీ, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా

# తాత్సారం

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు**

**వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు**

**పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా..**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**





**న్యూఢిల్లీ, 23(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ మిగతా2లో...



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**- పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి మిగతా2లో...

## మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

**- ఉచిత ప్రయాణంతో**

**ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం - 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి**

**- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి**




## పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

**- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**




## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు**

**కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి**

**బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు**

**కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్..

మిగతా2లో...



## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

**ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన**

**ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం**

**200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం**

**హైదరాబాద్, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మిగతా2లో...

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి**



**హైదరాబాద్,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరా బాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియో గదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ. 69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకు న్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకు న్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమా చారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబ యికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నా యని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశా ల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబా ద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్

మిగతా2లో...

# భారత్‌- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి
- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయివరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సింఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి



**హైదరాబాద్,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచు కుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి పేజీ తరువాయి)


పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు- రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు.200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు



**యాదగిరిగుట్ట,జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా సమకూరుతోంది. ఇటీవల భారీగా వస్తున్న భక్తులతో హుండీ ఆదయం పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. దీంతో పాటు- బంగారం 38 గ్రాములు, వెండి 2,800 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు. వీటిని ఎప్పికప్పుడు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



● రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ

**వరంగల్, జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు,జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి “కొండా సురేఖ”పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యూఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు,జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల



రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీలో సమావేశం

● హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం ● ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 30 మందికి టిబి (క్షయ) వ్యాధి గ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు

**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** గవర్నర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ లో బుధవారం సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు స్నేహ శబరీష్ పాల్గొన్నారు. కలెక్టర్ కి రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ముందుగా రెడ్ క్రాస్ సొసైటీ లోని జనరిక్ మందుల షాప్, టైలరింగ్ శిక్షణ కేంద్రం, డే కేర్ సెంటర్ మంజూరి కొరకు సందర్శించి, తలసీమియా సెంటర్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు తలసీమియా బాధితులకు పండ్లు పంపిణీ చేసినారు. తలసీమియా వ్యాధి గ్రస్తులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలకు పాలక వర్గాన్ని అభినందించారు. పిదప రెడ్ క్రాస్ లో రెడ్ క్రాస్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్



అభియాన్ లో భాగంగా 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు (పౌష్టకాహారం కోడిగుడ్లు సరుకులు), కిట్లు కలెక్టర్ మరియు పాలకవర్గం చేతుల మీదుగా ఉచితముగా పంపిణి చేసినారు. ఈ నెల నుండి ఆరు నెలల వరకు ప్రతి నెల 30 మందికి న్యూట్రిషన్ కిట్లు అందచేస్తామని పాలకవర్గం తెలిపారు. అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జీవితకాల సభ్యులను గురించి తెలుసుకుని సూచనలు చేసినారు. బ్లడ్ సెంటర్ లో భాగంగా రక్తదాన శిబిరాల గురించి, రెడ్ క్రాస్ నిధుల సమీకరణ గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తు తలసీమియా బాధితులకు చేస్తున్న సేవలకు రెడ్ క్రాస్ పాలక వర్గాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ని శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు డా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, డా. ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, హనుమకొండ డి యం అండ్ హెచ్ ఓ ఎ. అప్పయ్య, జిల్లా టిబి (క్షయ) నివారణాధికారి : కె. హిమబిందు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ..భారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి







● హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** భూ..భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. కార్యాలయం లోని ఆయా విభాగాలను సందర్శించి అధికారులు సిబ్బందిని గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ..భారతి మాడ్యూల్ ఫైళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా రోజువారీగా సాగుతున్న భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ భూ..భారతి దరఖాస్తులలో సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్ష భీభత్సంపై మంత్రి సీతక్క పరిశీలన

● జలగలంచ - గుండ్లవాగు వరద ఉధృతి పై అధికారులకు అప్రమత్తత సూచన



**ములుగు జూలై 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం పసర - తాడ్వాయి మధ్య ప్రవహిస్తున్న జలగలంచ గుండ్లవాగు వరద పరిస్థితిని రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మత్స్యకారులు వర్షకాలంలో వాగుల వద్ద చేపల వేటకు వెళ్లొద్దని, ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రజల్లో భయాందోళనలు నివారించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణ స్పందనతో పనిచేయాలని మంత్రులు సూచించారు. ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 18004257109 ని ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తక్షణమే గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా కింది స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన సీరోల్ రెవిన్యూ తాసిల్దార్ పున్నం చందర్



**మహబూబాబాద్, జులై 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం మన్నెగూడెం రెవెన్యూ గ్రామంలోని దుబ్బగడ్డ మోదుగడ్డ తండాలో సీరోల్ మండల తాహసిల్దార్ పున్నం చందర్ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఆకేరు ప్రవహించే దుబ్బగడ్డ తండా గ్రామాల్లో ఒకటి రెండు రాబోయే రోజులలో వర్ష ప్రభావిత ఎక్కువగా ఉంటుందని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వీలైతే పునరావృత కేంద్రాలకు తరలించాలని, శానిటైజేషన్ చేయాలని ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, గ్రామ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామ కార్యదర్శికి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రమిస్తున్న ముఠాన అరెస్టు చేసిన ఇంతే జార్గంజ్ పోలీసులు..




**వరంగల్, జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంతె జార్గంజ్ పరిధిలో గంజాయి విక్రమిస్తున్న ఇద్దరి ని అరెస్టు చేసి రిమండ్ కి పంపినట్లు ఇంతే జార్గంజ్ పోలీసులు తెలిపారు. వరంగల్. ఇంతె జర్గంజ్ పిఎస్ పోలీస్ లు పెట్రోలింగ్ చేయుచుండ గా రైల్వే స్టేషన్ సమీపంలో రవి టిఫిన్ సెంటర్ ముందు ఒక మగ మనిషి ఒక ఆడమనిషి అనుమానస్పదంగా నాలుగు బ్యాగులు పట్టుకొని ఉండగా పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీ చేసే ప్రయత్నం చేయగా ఇద్దరు వ్యక్తులు భయంతో పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసు లు వారిని పట్టుకొని విచారించగా వ్యక్తులు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన.. వారిగా హిందీ మరియు ఒడిస్సా భాష మాట్లాడుచుండగా వారి బ్యాగులను తనిఖీ చేయగా అందులో సుమారు 18 కిలోల ఎండు గంజాయి నాలుగు బ్యాగులలో ఉంది. వారిని విచారించగా మగ వ్యక్తి పేరు జులియం బెహరా వయసు 60. ఆడమనిషి జులియం కుమారి బెహర వయసు 55. గా. ఇద్దరు భార్యాభర్తలు గ్రామం కట్టంగుమా, గజపతి డిస్ట్రిక్ట్ ఒడిస్సా ,గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవించె వారు కూలి పనికి సరైన కూలి గిట్టుబాటు కానందున గంజాయి వ్యాపారం చేసి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఒడిస్సా వారి గ్రామం దగ్గరలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద సుమారు 18 కిలోల ఎండు గంజాయిని తీసుకొని సోలాపూర్ వెళ్లి అచ్చట 50 వేల రూపాయల కిలో చొప్పున అమ్ముకొనుటకు వెళుచుము. సోలాపూర్ వెళ్ళుటకు ట్రైన్ లో టికెట్ లేకుండా జనరల్ బోగీలో ప్రయాణిస్తుండగా వరంగల్ రైల్వే స్టేషన్ లో టిటి వచ్చి తనిఖీ చేస్తుండగా టీటీ పట్టుకుంటాడని భయపడి ట్రైను దిగినాము. ట్రైన్ వెళ్లిపోగా తిరిగి కోణార్క్ ఎక్స్ప్రెస్ సోలాపూర్ వెళదామా అని ట్రైన్ లేట్ ఉన్నందున రైల్వే స్టేషన్ ముందు టిఫిన్ చేయుటకు బయటికి వచ్చినాము అని చెప్పినారు. వారిని అరెస్టు చేసి వరంగల్ కోర్టులో హాజరు పరచడం జరుగుచున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంత జర్గంజ్ సీఐ సుకుర్ ఎస్సైలు నీలోజు వెంకటేశ్వర్లు, తేజఏఎస్ ఐ బిక్షపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ మాయమాటలను , నాటకాలను నమ్మే పరిస్థితి లేదు...

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు , 420 హామీల మోసం ప్రజలకు అర్థమైంది...
- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెబుతాం... కాషాయ జెండా ఎగరవేస్తాం...
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు...




**రామడుగు,జులై23(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని,నేడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం మళ్లీ కొత్త రాజకీయ డ్రామాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదలుపెట్టిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకోర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని, ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని, మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని, అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలుపెట్టిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. 10% రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్,జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్,మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, ఎన్నికల ప్రభరి జాడి బాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,వివిధ మోర్చాల అధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు హాజరయ్యారు.

## నేడు బీజేపీ పార్టీ స్థానిక సంస్థల సన్నాహాక మండల సమావేశం....

**- బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 23 జులై(పిసిడబ్ల్యూ న్యూస్): తిమ్మాపూర్స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో నేడు కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గం. లకు సన్నాహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి బుధవారం నాటి ప్రకటన లో పేర్కొన్నారు.త్వరలో నిర్వహించబోయే ఎన్నికల విషయం లో గ్రామాల వారిగా ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులు, సానుకూల అంశాలు తదితర విషయాలతో పాటుగా,స్థానికంగా ప్రజలేదుర్కొంటున్న పలు సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన నిరసన కార్యక్రమాలపై చర్చించే అవసరం ఉన్నందున ప్రతీ గ్రామం నుండి కార్యకర్తలు, పోటీ చేసే ఆశావాహులు తప్పకుండా హాజరుకావాలని అధ్యక్షులు కోరారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా జిల్లా నాయకులు,ఎన్నికల సన్నాహాక సమావేశ మండల కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరగాలపై అవగాహన కార్యక్రమం: సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్



**సీరోల్, జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సీరోల్ ఎస్ఐ గండ్ర సంతోష్ ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు సూచించారు బుధవారం రోజున పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతూ మనలని అయోమయంలో పడేసి వారికి కావాల్సిన వివరాలను సేకరిస్తారు. సైబర్ని నేరగాళ్లు డిజిటల్ అరెస్టు సైబర్ స్టాకింగ్ వర్క్ ఫ్రం హెూం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ కొన్నిసార్లు భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు కాజేస్తారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ లను స్పందించవద్దు. ఈ నేరగాళ్లు కారణంగా మీరు ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ సమాజంలో ఇంటర్నెట్ టెక్నాలజీ వినియోగం పెరిగింది మీ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో నమోదు చేయవద్దు ఈ సోషల్ మీడియా కారణంగా కూడా అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది , గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రత్యేక బృందాల ఏర్పాటు : ఎస్సై కమలాకర్



**ములుగు జిల్లా,జూలై 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండలంలోని ప్రజలకు మరియు రైతులకు మా పోలీసు వారి నుండి చేయు ముఖ్య సూచన ఏమనగా రానున్న రెండు మూడు రోజుల్లో మన ప్రాంతానికి విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున అవసరముంటే మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని కరెంటు స్తంభాలు పక్కన ఉన్న తీగలును మరియు ఐరన్ తీగలు పొరపాటున ముట్టుకోవద్దు మరియు తీవ్ర వర్షాలు కారణంగా ఎవరు అయినా పాత ఇంట్లో నివసిస్తుంటే ఈ వర్షానికి నాని కూలెందు కు అవకాశం ఉన్నందున అట్టి ఇళ్లను ఖాళీ చేయగలరు తీవ్రమైన వర్షం వలన వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అట్టి ప్రాంతాల్ని ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకి వచ్చి ఉండాలని అనవసరంగా వాగులుని దాటవద్దు ఎక్కడైనా రోడ్ల మీదకి నాళాలు పొంగి ప్రవహిస్తుంటే దాని పైనుండి ఎవరు దాటవద్దు అలాగే అలా ప్రవహిస్తున్న నాళాల గురించి అత్యవసరం ఐతే పస్రా పోలీస్ వారి ప్రత్యేక బృందాలు 24 గంటలు అందుబాటులో ఉంటారు కవున పస్రా పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు

# కరీంనగర్ స్మార్ట్ సిటీ పేరుకేనా... మరి అభివృద్ధి ఎప్పుడూ...

- మోస్తారు వర్షానికి నీట మునిగిన 44వ డివిజన్ అన్ని గల్లీలు...
- ఇండ్ల లోకి చేరిన డ్రైనేజీ నీళ్లు...
- డివిజన్ ప్రజల దీనావస్థ...





**కరీంనగర్,జూలై23(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ స్మార్ట్ సిటీ గా రూపాంతరం చెందినప్పటికీ, నగరంలోని ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ అవరణలో వున్న 44వ డివిజన్ సాహేత్ నగర్ వీధి,శర్మనగర్,సాయినగర్ లో ఉన్న పరిస్థితి చూస్తే ఆశ్చర్యపోతారు, బుధవారం ఉదయం కురిసిన మోస్తరు వర్షానికి 44వ డివిజన్ లో దాదాపు అన్ని గల్లీలలో డ్రైనేజ్ ఓవర్ ఫ్లో అవుతూ నీళ్లు ఇండ్లలో చేరడంతో నివాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం దోమలు, వైరల్ ఫీవర్, రోగాలతో బాధపడుతున్న ప్రజలు, గత మున్సిపల్ కమిషనర్ ను డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ చొరవతో డివిజన్లో పర్యటించి చిన్న పెద్ద డ్రైనేజీలను, ప్రభుత్వ ఇంజనీర్లతో సర్వే చేసి త్వరగా పని పూర్తి చేస్తానన్నారు,కానీ కొద్దిరోజులుగా మున్సిపల్ కమిషనర్ ట్రాన్స్ఫర్ అయినచో ఇప్పటికీ మునిసిపల్ అధికారులు స్పందించడం లేదు. స్మార్ట్ సిటీ అని కరీంనగర్ కు పేరు మాత్రం మిగిలిపోయినది, కాని అభివృద్ధి మాత్రం సున్న, అభివృద్ధి పేరుతో నాయకులు, అధికారులు మాత్రం తన జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ వీధిలో పర్యటించి దీనిపైన విచారించి స్పందించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలి

- స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ని కలిసిన ఎమ్మెల్యేలు కడియం, నాయిని, నాగరాజు

**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాకి స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయష్ రంజన్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ అండ్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, డివైఎస్ఓ అశోక్ కుమార్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యామ్ కుమార్, అథ్లెటిక్స్ సెక్రెటరీ సారంగపాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భీభోత్సం వర్షం కారణంగా డ్రైనేజీలో ఆగిన సిల్ట్, చెత్తను మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగించిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్...






**కరీంనగర్,జూలై23(పీసీడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజున మోస్తారు వర్షం కారణంగా కరీంనగర్ లోని 44వ డివిజన్, సాహెత్ నగర్, శర్మనగర్, సాయినగర్లోని డ్రైనేజీలు ఓవర్ ఫ్లో అయి ఇండ్లలో మురికి నీళ్లు చేరడంతో స్థానికులు ఇబ్బందులకు గురైనచో, డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ (మార్షల్) స్పందించి, మున్సిపల్ కమిషనర్ ను ఫోన్లో సంప్రదించగా వారు స్పందించకపోవడంతో స్థానికులతో కలిసి డివిజన్లో పర్యటించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని వారు మునిసిపల్ సిబ్బందిల సహాయంతో డ్రైనేజీ లోని సిల్ట్, మరియు రోడ్ల పైన ఆగి వున్న చెత్తను తొలగించడం జరిగినది.

# ప్రభుత్వ - ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్రం విధానంపై లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్న..?

**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత కోరుతూ లోక్ సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ బొగ్గు విక్రయ విధానాలను వివరించిన కేంద్ర మంత్రి, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పార దర్శకతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి దోహద పడుతున్నాయని తెలిపారు. శక్తి విధానం (2017, 2025 లో నవీకరణ), నాన్-రెగ్యులేటెడ్ సెక్టార్ లింకేజ్ వేలం విధానం (2016, 2020లో మార్పు), న్యూ కోల్ డిస్ట్రిబ్యూషన్ పాలసీ (2007, 2022 వరకు సవరింపు), బ్రిడ్జ్ లింకేజ్ పాలసీ (2016) వంటి కేంద్ర బొగ్గు శాఖ విధానాల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ తన బొగ్గు సరఫరాను నిర్వర్తిస్తోందని మంత్రి వివరించారు. ఈ విధానాల అమలుతో పారదర్శకత, సమాన అవకాశాలు, పరిశ్రమలకు మద్దతు, ఉపాధి అవకాశాల పెరుగుదల, అలాగే రాయల్టీ మరియు పన్నుల రూపంలో



రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2025లో సవరించిన శక్తి విధానం ఆధారంగా పవర్ రంగానికి కొత్త బొగ్గు లింకేజీలు మంజూరు చేయడమవుతోందని ఆయన తెలిపారు. ఈ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరా లభించడంతో పాటు పోటీతత్వ ధరల ద్వారా వ్యాపార వ్యయాలు తగ్గుతుండటంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



GOVERNMENT OF INDIA
MINISTRY OF COAL
LOK SABHA

UNSTARRED QUESTION NO. 509
TO BE ANSWERED ON 23.07.2025

Coal Selling by Singareni Collieries

509. **Dr. Kadiyam Kavya:**

Will the Minister of *COAL* be pleased to state:

(a) the details of policy on selling coal by Singareni Collieries to Public and Private Sectors; and
(b) the measures taken by the Government to ensure transparency along with the benefits for Telangana State?

ANSWER

MINISTER OF COAL AND MINES
(SHRI G. KISHAN REDDY)

(a) & (b) Ministry of Coal with an objective for overall development of coal industry, greater transparency in coal allocation, ease of doing business as well as to foster competitive and fair-trade environment, has framed various policies followed by timely amendments in order to keep them in synchronization and alignment with changing needs of the market. These polices encompass sale by coal PSU's to both public and private players and have ensured transparency in allocation and availability of coal. This in turn has resulted in increased business activity, employment generation, royalty and other taxes collections which consequently have benefited all the States including the State of Telangana.

The following policy/guidelines issued by Ministry of Coal are also being followed by the Singareni Collieries Company Limited (SCCL) for selling of coal to various category of industries:-

i. SHAKTI Policy dated 22.05.2017 for allocation of coal linkages to the Power Sector (as amended on 25.03.2019 and 08.11.2023).
ii. Policy for Auction of linkages of Non-Regulated Sector (NRS) dated 15.02.2016 (as amended on 01.06.2020) for coal linkages to NRS.
iii. New Coal Distribution Policy dated 18.10.2007 (as amended on 26.07.2013, 04.09.2013, 27.09.2016 and 11.04.2022) for Pre-SHAKTI and Pre-NRS Linkage Auction Policy era linkages as well as for e-auctions and allocation of coal to Micro, Small and Medium Enterprises (MSMEs).
iv. Bridge Linkage Policy dated 08.02.2016 for short-term coal linkage to Central and State Public Sector Undertakings.

With the Revised SHAKTI Policy, 2025, the provisions of the SHAKTI Policy, 2017 (as amended) have been superseded and all the fresh coal linkages to the Power Sector by SCCL shall be under the Revised SHAKTI Policy, 2025.

****

# 42 మందితో బిసిలతో, 42 శాతం వాటా సాధించేందుకు రిజర్వేషన్ డే రోజున దీక్ష

**● తాడిశెట్టి క్రాంతికుమార్ తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ ● గొల్లపల్లి వీరస్వామి తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కో కన్వీనర్ ● జూలై 26,1902లో చత్రపతి సాహు మహారాజు ప్రకటించిన రిజర్వేషన్ డే సందర్భంగా, 42 మంది బీసీ ప్రతినిధులతో, రిజర్వేషన్ల సాధన కోసం దీక్ష చేయబడుతున్న తెలంగాణ బీసీ మహాసేన**





**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన రోజు జూలై 26 1902 లో తొలిసారిగా బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పిస్తూ 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన గొప్ప నేత ఛత్రపతి సాహూ మహారాజ్ ఆయన తాత ఛత్రపతి శివాజీ మహారాజ్ తాత పౌరుషాన్ని, జ్ఞానాన్ని వారసత్వంగా పొంది, భారత మూలవాసుల హక్కుల కోసం పోరాటం చేసిన నిజమైన యోధుడిగా చరిత్రలో నిలిచారు. సాహూ మహారాజ్ స్ఫూర్తితోనే, బీసీలు కూడా తమ న్యాయమైన హక్కులను సాధించేందుకు పోరాటం చేయాల్సిన అవసరమ ఉంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ప్రకటించడం అభినందనీయమైన విషయమే కానీ, అది కేవలం మాటల్లో మిగలకుండా రాజ్యాంగ బద్ధంగా అమలోకి తీసుకు రావాలని డిమాండ్ చేస్తూ జూలై 26, రిజర్వేషన్ డే సందర్భంగా, 42 మంది బీసీ ప్రతినిధులతో, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దీక్ష తెలంగాణ బీసీ మహాసేన ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పార్క్ (ఏకశిల పార్క్) వద్ద జూలై 26న నిర్వహిస్తున్నాం. "చెబితే కాదు, తెలిస్తే రావాలి. నీకోసం, నాకోసం ఆరాటం కాదు ు భవిష్యత్తు తరాల హక్కుల కోసం పోరాడాలి." బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం అందాలని, 42 శాతం రిజర్వేషన్‌ను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసే వరకు ఈ పోరాటం ఆగదని బీసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ముదిరాజ్, నలుబాల రవి కుమార్, జూకంటి రవీందర్, నారాయణగిరి రాజు, పెద్దోజు వెంకటాచారి, తాటికొండ సద్గుణ, కర్రే చంద్రశేఖర్, నలుబొల అమరేందర్, గణేష్, అనిశెట్టి సాయి తేజ, నలుబోల సంజయ్ కుమార్, రాపోలు అశోక్, ఉదయ్ సాయి, మహేష్, కంజుల స్వప్న రాణి, మాధవి, స్వాతి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమం

**● పాల్గొననున్న ఆదర్శ్ రెడ్డి, సురేందర్ గౌడ్, నాయికోటి రాజేష్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు ఉదయం 8:00 గంటలకు మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ జన్మదినం సందర్భంగా మాదారం గ్రామంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం తదనంతరం మొక్కలు నాటడం జరుగుతుంది. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ విద్యార్థులకు నగదు,నోట్ బుక్స్ పంపిణీ, తదనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్,రామచంద్రపురం నందు నిర్వహించబడును కావున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బి ఆర్ ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షుడు నాయికోటి రాజేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

**కరీంనగర్ టౌన్ జూలై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లాలో 49.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో సహాయం కొరకు 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటయిందని, మున్సిపల్ కార్పొరేషన్ సహాయం కోసం 9849906694 కు ఫోన్ చేయాలని కోరారు. కరీంనగర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నందున చిల్లర వ్యాపారులు , వినియోగదారుల కుటుంబం సురక్షితం మరియు భద్రంగా ఉండడని సూచించారు.





# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**● స్వయం సహాయక సంఘాల మహిళలకు 64.81 కోట్లు చెక్కులు పంపిణి ● మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది ● రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం ● రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం ● విద్య, వైద్యం,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ● అందోల్‌లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు**

**● పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్ల కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి



పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు ?53.92 కోట్లు 516 సంఘాలకు,వడ్డీ లేని రుణాలు ?10.38 కోట్లు 4538 సంఘాలకు,భీమా పరిహారాలు 51.30 లక్షలు మొత్తం 32 సభ్యులకు,మొత్తం ఆస్తుల విలువ ?64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఆయా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఓ జ్యోతి,ఆర్ డి ఓ పాండు,ప్రజాప్రతినిధులు,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు కేటీఆర్‌లా ఉండాలి: ముస్తాక్

● సమస్య ఉంటే నేనున్న అనే నాయకుడు కేటీఆర్



**ఉప్పల్, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గర్వం అంటే తెలియని నాయకుడు పదిమందికి దారి చూపే నాయకుడు అమెరికా దేశంలో ఉద్యోగం చేసుకుంటూ తన ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ రాష్ట్రం సాధించాలన్న ఆకాంక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు ముస్తాక్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం సాధించాక ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన నేత కేటీఆర్ అలాంటి నాయకుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించాలని ఈ సందర్భంగా ముస్తాక్ అన్నారు.

# సిబ్బంది పనితీరును తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ సుష్మ







**పరకాల, జులై 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ సిబ్బంది పనితీరుపై కమిషనర్ సుష్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 5 గంటలకు ఆకస్మిక తనిఖీ చేసి ఇద్దరు డ్రైవర్లు సమయానికి రాకపోవడంతో వారికి లీవ్ వేయడం జరిగింది. కమిషనర్ ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు పరకాలలో కొన్ని ఉన్నాయి. వాటి సైడ్ డ్రైనేజీలు శుభ్రం చేయాలని ప్రతి కాలనీలో చెత్త నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ట్రాక్టర్లలో డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెస్క్యూ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, పారిశుద్ధ్య సమస్యలను శానిటరీ డిపార్ట్మెంట్ జవాన్లు ఎం. మహేష్, 955062997,సతీష్7386881788,అలాగే రాజు9177557767లకు తెలియజేయాలని అన్నారు.

# ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా రైతుల పంట పొలాలకు నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యేలు శ్రీహరి, నాగరాజు



**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా సౌత్ కెనాల్ నుంచి పంట పొలాలకు స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తో కలిసి కొబ్బరి కాయ కొట్టి నీళ్లను విడుదల చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా వర్ధన్నపేట నియోజక వర్గ పరిధిలోని హసన్ పర్తి, ఐనవోలు వర్ధన్నపేట మండలాల పరిధిలో రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం నేడు సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా నీరు విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రైతులకు ఏక కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు రైతులకు రైతు భరోసా, ప్రమాద బీమా, కౌలు రైతులకు 12 వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. కొందరు నాయకులు రెండు నుంచి మూడు రోజుల్లో వస్తున్నాయని తెలుసుకొని రాజకీయ పబ్బం కట్టుకోవడం కోసం నీళ్లు రాకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తానని రైతులని మభ్య పెడుతూ పిచ్చి పిచ్చి కూతలు కూస్తున్నారు. రైతులెవ్వరు అధైర్య పడొద్దు. ' ఆన్ అండ్ ఆఫ్' పద్ధతిలో రైతులకు నీళ్లు వస్తాయని వర్షాలు సమృద్ధిగా పడితే నిరంతరం నీళ్లు వస్తూనే ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో లాభాల్లోకి టీజీఎస్ ఆర్టిసి

**ఆర్టీసీకి ఊపిరి మహాలక్ష్మి పథకం**

**హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్**





**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రమేష్ రాథోడ్ అన్నారు. మహాలక్ష్మి పథకం డిసెంబర్ 9, 2023 నుండి అమలై నేటి వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా స్థానిక హనుమకొండ బస్టాండ్ లో బుధవారం ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ ఏర్పాటు చేసిన మహిళా అభినందన సభలో హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ 200 కోట్ల మహిళా ప్రయాణికులను వారి గమ్మన స్థానానికి చేరవేర్చి రూపాయలు 6680 కోట్ల ప్రయాణం చార్జీలను ఆదా చేసినందుకు రాష్ట్ర మహిళలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు ఆర్టీసీ నష్టాలు ఉండేదని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో నష్టాలు పోయి లాభాల బాటలో కి వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్క బస్సులో 70 శాతం మహిళా ప్రయాణికులు ఉంటే కేవలం 30 శాతం మాత్రమే పురుష ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. మహిళలకు ఎన్నో పనులు ఉంటాయని ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వారు, కాలేజీలకు వెళ్ళేవారు మార్కెట్కు వచ్చేవారు హాస్పిటల్లో పనిచేసేవారు, షాపుల్లో పనిచేసే వారు ఇంకా అనేక రంగాల్లో పనిచేసే వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని ప్రయాణ ఖర్చులు పూర్తిగా ఉచితం అవడంతో వారి జీవన శైలి లో మార్పు వచ్చిందని అన్నారు. ఆర్టిసి కూడా అనేక డిపోలు నష్టాలు చవి చూశాయని ఈ పథకం వల్ల ఆర్టీసీ లాభాల బాట పట్టిందని అన్నారు. అంతేకాక ఈ పథకం వల్ల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని మహిళలందరూ ఉపయోగించుకొని ఉన్నత స్థితికి రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిన ప్రయాణికుల రద్దీ దృశ్య 112 ఎలక్ట్రికల్ బస్సులను వరంగల్ టూ డిపోలో ప్రవేశ పెట్టామని 40 కొత్త డీజిల్ బస్సులను కూడా ప్రవేశ పెట్టాలని అన్నారు ఏటువంటి కంప్లైంట్స్ లేకుండా మహిళల రద్దీకణుగుణంగా ఈ బస్సులను ప్రవేశ పెట్టామని అన్నారు దేశంలోనే కర్ణాటక రాష్ట్రం తర్వాత మన రాష్ట్రంలో ఈ పథకం ప్రవేశ పెట్టిందని అలాగే మన రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఈ పథకం అమలవుతుందని అన్నారు డ్రైవర్ కండక్టర్లు బస్సులో ఎంతమంది ఎక్కిన ఇసుక్కోకుండా శ్రమ అనుకోకుండా పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రయాణికులందరిని క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేస్తున్నారని అన్నారు వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు అలాగే ఈ పథకానికి సహకరిస్తున్న మహిళ లందరికీ టీజీఎస్ఆర్టిసి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ మహాలక్ష్మి పథకం వరంగల్ రీజియన్ లో 15 కోట్ల 43 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలకు కాంపిటీషన్ పెట్టామని వారికి ఆర్టీసీ తరఫున అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపన్యాస పోటీలు, ఎస్సే రైటింగ్ పోటీలు పెట్టడం జరిగింది అని అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారందరికీ ఆర్డిఓ రమేష్ రాథోడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీల్లో ఎస్సే రైటింగ్ లో ఆదిత్య 9 వ తరగతి, ఎస్. జైవీర్ 8 వ తరగతి, కే సారిక డిగ్రీ థర్డ్ ఇయర్ బి సరిత బీఎస్సీ సెకండ్ ఇయర్, బి సరస్వతి బీకాం లు బహుమతులు గెలుచుకున్నారు అలాగే రెగ్యులర్ ప్రయాణికులకు సన్మానించడం జరిగింది వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ సి.హెచ్. సంతోష్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఎం) అమల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తి, ఆర్టీసీ సిబ్బంది, మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులకు పార్టీలకతీతంగా బీసీ జర్నలిస్టు ఏకం కావాలి: నీలకంఠం ముదిరాజ్

● రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకుందాం ● బీసీ రిజర్వేషన్ అమలుకై పోరాటం చేద్దాం
● బీసీల రాజ్యాధికారం సాధిద్దాం
● మనమెంతో మన వాటా అంతా, బీసీల సత్తా చూపిద్దాం ● బీసీ జర్నలిస్టులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి




**హైదరాబాద్ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బిసి జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో బిసి జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం మరియు భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి జేఏసీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్, కొత్త లక్ష్మణ్ పటేల్ మున్నూరు కాపు,యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ, రాష్ట్ర గౌడ జర్నలిస్టు అధ్యక్షులు సప్తగిరి గౌడ్,అమర్ పద్మశాలి, బిసి కులాల జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ బిసి జర్నలిస్టు లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చే జర్నలిస్టులు మన బాగు గురించి నిర్ణయాలు తీసుకోవడం లేదు అని అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే బిసి ల అందరిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు.చట్ట సభల్లో మన గొంతు వినిపించడానికి బీసీ కోటా కింద జర్నలిస్ట్ కు ఎమ్మెల్సీ గా ప్రతి రాజకీయ పార్టీ బీసీ నాయకులకు అవకాశం ఇవ్వాలని, పార్టీలకు అతీతంగా బీసీ జర్నలిస్టును ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవిని ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రైవేటు కళాశాలలో 50% రాయితీ కల్పించాలని, అక్రిడేషన్ కార్డు మరియు హెల్త్ కార్డు, పత్రికలు మరియు యూట్యూబ్ ఛానల్ ను ప్రభుత్వం గుర్తించి అక్రిడేషన్ కార్డు కేటాయించాలని ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని బీసీ జర్నలిస్ట్ నాయకులు డిమాండ్ చేశారు. మనమెంతో మన వాటా అంతా అని రాజకీయంగా ఆర్థికంగా బీసీ నాయకులు ఎదగాలని అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలని రాజకీయంగా బీసీ నాయకులు ఉన్నత పదవిలో ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని రాజకీయ పార్టీల నాయకులకు అతీతంగా బీసీ జర్నలిస్టు బీసీ కుల సంఘాలు అందరూ ఐక్యంగా ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందని రాబోయే ఎన్నికల్లో ప్రతి చోట బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పై ఉన్నదని జర్నలిస్టు మిత్రులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని రాబోయే ఎన్నికల్లో బీసీ జర్నలిస్టుల సత్తా చూపాలని ఈ సందర్భంగా బీసీ జర్నలిస్టు నాయకులు పిలుపునిచ్చారు. బిసి జర్నలిస్ట్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, సుగ్రీవుడు ముదిరాజ్, సిద్ధులు, వేణు గోపాల్, కిరణ్, సతీష్ ముదిరాజ్, బాపట్ల కృష్ణమోహన్, ఓంకారం సంతోష్ రాజ్ బిసి సంఘాల జేఏసీ జర్నలిస్టు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్







**పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీసిన కలెక్టర్**

**హన్మకొండ జులై 23(పిసిడబ్ల్యు న్యూస్):** హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పళ్ళు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుం దని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!




ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది.ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ "జాతీయ క్రీడా సమాఖ్య"గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు ద్వారా ఎన్ఎస్ఎఫ్‌లపై ప్రభుత్వం నియంత్రణ ఉండదు.. క్రీడా సమాఖ్యల పాలనకు సహాయకారిగా మాత్రమే ప్రభుత్వం వ్యవహరిస్తుంది.జాతీయ క్రీడా ట్రిబ్యునల్: ఎంపికలు లేదా అంతర్గత ఎన్నికలకు సంబంధించినవి సహా బీసీసీఐతో కూడిన ఏవైనా వివాదాలు ఇప్పుడు త్వరలో ఏర్పడే జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించబడతాయి. కార్యనిర్వాహక సభ్యుల గరిష్ట వయోపరిమితి 70 నుండి 75 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) వంటి వారికి కొనసాగడానికి అవకాశం కల్పిస్తుంది. 2020లో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చిన బీసీసీఐ, ఈ కొత్త చట్టంతో జాతీయ క్రీడా మండలి పర్యవేక్షణకు మరింతగా లోబడి ఉంటుంది. ఈ కొత్తగా ప్రతిపాదించిన సంస్థ పాలన, సమ్మతి, ఆర్థిక జవాబుదారీతనాన్ని పర్యవేక్షిస్తుంది. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల క్రికెట్ శతాబ్దానికి పైగా మొదటిసారిగా ప్రదర్శించబడుతున్నందున ఈ చర్య అనివార్యంగా కనిపిస్తుంది.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి...



**- వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది...**

**కరీంనగర్,జూలై23(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి , రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిపోయిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని, వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి , మిర్చి, పసుపు, ఎర్రజోన్న , చెరుకు, జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని , రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని , వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్ల తోటను ఆదుకోవాలని , ప్రతి జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు దుకాణంలో పోలీసు తనిఖీలు.....

**చిట్యాల, జులై 23(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వోలతో లతో సంయుక్తంగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న విత్తన ఎరువుల దుకాణంలో, ఎరువుల స్టాక్ పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఎస్సై శ్రావణ్ కుమార్. ఎరువుల సంచులపై ఉన్న లేబుల్ తో పాటు లేబుల్లో ఉన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములలో నిలువ ఉంచిన విత్తన సంచుల ఎరువుల వివరాలను సేకరించారు. లైసెన్స్ వివరాలను అలాగే ఎరువుల సంచులను సరఫరా చేసిన కంపెనీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫెర్టిలైజర్స్ షాప్ లపై ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తనిఖీల్లో ఎస్సై శ్రావణ్ కుమార్. ఎమ్మార్వోలు వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# రసెల్‌కు ప్రత్యేక గౌరవం

వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ 37ఏళ్ల అంద్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్‌లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్‌తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్‌తో రసెల్ 15ఏళ్ల కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడింది.ఈ మ్యాచ్ ఆరంభానికి ముందు వెస్టిండీస్- ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్‌కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. 'ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్‌లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్‌లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని రసెల్ అన్నాడు. కెరీర్‌లో చివరి మ్యాచ్‌లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్‌తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.2010లో రసెల్ టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్‌కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %u%20 మ్యాచ్‌లలో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.నా



# ఇండియన్ గ్రేటెస్ట్ ప్లేయర్స్ లిస్ట్ ప్రకటించిన శాస్త్రి

భారత మాజీ కోచ్, ప్రఖ్యాత కామెంటేటర్ రవి శాస్త్రి తాజాగా ఒక షోలో అడిగిన ప్రశ్నకు జవాబుగా ఒక జాబితాను ప్రకటించాడు. ఇండియా తరపున ఆడిన ఐదుగురు గ్రేటెస్ట్ ప్లేయర్ల జాబితాలో కొందరు దిగ్గజాలకు చోటు దక్కలేదు. ఈ జాబితాలో సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీకి చోటు కల్పించాడు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దిగ్గజ క్రికెటర్లు అయిన సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లేలను ఎలా శాస్త్రి విస్మరించాడంటూ ఆయా ఆటగాళ్ల అభిమానులు కాస్త ఫైర్ అయ్యారు. వారి ఘనతలను ఏకరువు పెడుతూ, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నిజానికి శాస్త్రి ప్రకటించిన జాబితాలో ఐదుగురు ఉద్ధండులే అయినా, తమ అభిమాన ప్లేయర్ కు చోటిస్తే బాగుండేనని పేర్కొంటున్నారు. ఇక ఈ ఐదుగురుని సెలెక్ట్ చేయడం వెనకాల శాస్త్రి తన ఐడియాలజీని ప్రకటించాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను సాధించిన సచిన్ కు తాను నెంబర్ వన్ పొజిషన్ ఇస్తానని శాస్త్రి పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తోపాటు వంద సెంచరీలను సాధించడం తిరుగులేని రికార్డనిపేర్కొన్నాడు. అలాగే టెస్టులు వన్డేల్లో అత్యధిక పరుగులు, అత్యధిక అర్ధ సెంచరీలు, అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఘనత ఇలా చాలా రికార్డులు సచిన్ పేరిట ఉన్నాయి. అలాగే తను ఆడిన కాలంలో ఎందరో మేటి బౌలర్లను తను ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. ఆ తర్వాత స్థానంలో వివిధ ఆటగాళ్లను పేర్కొన్నాడు. అందులో సునీల్ గావస్కర్.. ఇండియా తరపున లెజెండరీ పొజిషన్ ను అందుకున్న తొలి ప్లేయరని గుర్తు చేశాడు. టెస్టుల్లో పదివేల పరుగుల రన్స్ క్లబ్ ని స్థాపించింది గావస్కర్ అని తెలిపాడు. అలాగే 1983 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో తను సభ్యుడని గుర్తు చేశాడు. ఇక మిగతా ముగ్గురిలో ఎవరి ప్రత్యేకత వారికే నిలుస్తుంది. ముఖ్యంగా కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ ను భారత్ తొలిసారిగా సాధించింది. మేటి ఆల్ రౌండర్ గా తనను ఇప్పటివరకు పరగణిస్తారు. ఇక కోహ్లీ విషయానికొస్తే సచిన్ తర్వాత ఆ స్థాయిలో పేరు తెచ్చుకున్న ఆటగాడు కోహ్లీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఛేజ్ మాస్టర్ గా తను గుర్తింపు పొందాడు. అలాగే సచిన్ 49 వన్డే సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. మరోవైపు ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా ఉన్న కాలంలో భారత్ కు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు ఐసీసీ టైటిల్స్ ని సాధించిన ఏకైక భారత కెప్టెన్ గా తను రికార్డులకెక్కాడు. హెలికాప్టర్ లాంటి షాట్లతో క్రికెట్ ను మరింత ఉత్తేజితం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనా శాస్త్రి తాజా జాబితాలో భారత అభిమానుల్లో కొత్త చర్చ నడుస్తోంది.



# నాలుగో టెస్ట్: జైస్వాల్ హాఫ్ సెంచరీ.. సచిన్, అజార్ రికార్డు సమం

మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. తొలి వికెట్‌కి కెఎల్ రాహుల్‌తో కలిసి 94 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేశాడు. అయితే వోక్స్ వేసిన 30వ ఓవర్ చివరి బంతికి రాహుల్(46) క్రాలీకి క్యాచ్ ఇచ్చి హాఫ్ సెంచరీకి చేరువలో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ నిలకడగా ఆడుతున్నాడు. గత మ్యాచ్‌లో పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డ జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లను ధీటుగా ఎదురుకుంటూ పరుగులు సాధిస్తున్నాడు.ఈ క్రమంలో 96 బంతుల్లో 9 ఫోర్లు 1 సిక్సు సాయంతో అర్ధ శతకం సాధించాడు. ప్రస్తుతం 39 ఓవర్లు ముగిసేసరికి భారత్ 1 వికెట్ నష్టానికి 120 పరుగులు చేసింది. క్రీజ్‌లో జైస్వాల్(58), సుదర్శన్(13) ఉన్నారు. ఈ క్రమంలో జైస్వాల్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌పై 1000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఇంగ్లండ్‌పై అత్యంత వేగంగా వెయ్యి పరుగులు సాధించిన రెండో ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడు. 16 ఇన్నింగ్స్‌లోనే ఈ రికార్డు సాధించి భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేశాడు. రాహుల్ ద్రవిడ్ మాత్రం ఈ మైలురాయిని 15 ఇన్నింగ్స్‌లో సాధించారు.

# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా




రెజీనా.

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్టులు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను‘ అని చెప్పారు.

# హాట్ కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.




# సూర్య బర్త్‌డే స్పెషల్.. 'కరుప్పు' టీజర్



సూర్య తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులలో కూడా మంచి ఫాలోయింగ్ ఉన్న హీరో. ఆయన చేసిన సినిమాలు తెలుగు ప్రేక్షకులకి కూడా బాగానే కనెక్ట్ అవుతుంటాయి. ప్రస్తుతం ఆయన తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సినిమా చేస్తున్నారు. అలాగే తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో 'కరుప్పు' అనే సినిమా కూడా చేస్తున్నారు. నేడు సూర్య బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో సూర్య తన ప్రత్యేక వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. టీజర్‌లో "నా పేరు సూర్య.. నాకు ఇంకోపేరు కూడా ఉంది", "ఇది మన టైమ్" వంటి డైలాగ్స్ బాగున్నాయి. 'జై భీమ్' తర్వాత మళ్లీ సూర్య న్యాయవాది పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తోంది.డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ బాణీలు అందిస్తున్నారు. సీనియర్ నటి త్రిష కథానాయికగా నటిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్



బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# సైమా 2025లో టాప్ నామినేటెడ్ సినిమాలివే!

సౌత్ సినీ లోకం ఎంతగానో ఎదురుచూస్తున్న సైమా 2025కు రంగం సిద్ధమైంది. ప్రతీ ఏటా లాగే ఈ ఏడాది కూడా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుక జరగబోతుంది. 2012లో మొదలైన ఈ సైమా వేడుకలు పన్నెండేళ్లుగా సక్సెస్‌ఫుల్ గా జరుగుతుండగా ఇప్పుడు 13వ ఎడిషన్ కు సైమా ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 5,6 తేదీల్లో దుబాయ్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీల నుంచి ఉత్తమ ప్రతిభను కనపరిచిన సినిమాలను, నటీనటులను గుర్తించి వారిని సత్కరించే సైమా వేడుకలు గత రెండేళ్లుగా దుబాయ్ లోనే జరుగుతున్నాయి. తాజాగా నామినేషన్స్ లిస్ట్ ను సైమా అవార్డుల కమిటీ రిలీజ్ చేయగా అందులో తెలుగులో ఎక్కువ నామినేషన్స్ తో పుష్ప2 సినిమా టాప్ లో నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప2 సినిమాకు సైమాలో 11 నామినేషన్స్ దక్కాయి. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను సృష్టించిన సంగతి తెలిసిందే. పుష్ప2 తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శక్వంలో వచ్చిన కల్కి 2898ఏడీ సినిమాకు 10 నామినేషన్స్ దక్కాయి. ఆ తర్వాత తేజ సజ్జ- ప్రశాంత్ వర్మ కలయికలో వచ్చిన హనుమాన్ సినిమాకు కూడా 10 నామినేషన్స్ వచ్చాయి. గతేడాది రిలీజైన ఈ మూడు సినిమాలూ ఆడియన్స్ నుంచి విపరీతమైన ఆదరణ అందుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షాన్ని కూడా కురిపించాయి. కాగా తమిళంలో అమరన్ సినిమాకు 13 నామినేషన్స్ దక్కగా, లబ్బర్ పందు కు 8, వాళై కు 7 నామినేషన్స్ వచ్చాయి. కన్నడలో భీమాకు 9 నామినేషన్స్, కృష్ణ ప్రణయ సఖికి 9, ఇబ్బని తబ్బిద ఇలియాలి కి 7 నామినేషన్స్ వచ్చాయి. మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ఆడు జీవితంకు 10 నామినేషన్స్ తో టాప్ లో ఉండగా, ఏఆర్ఎం9, ఆవేశం 8 నామినేషన్స్ దక్కాయి.

